ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

# గగనయాన్‌తో దేశం ప్రగతిపథం

**ఇస్రో ఛైర్మన్ డా.కె.శివన్ వెల్లడి**



వేదికపై పట్టాలు అందిస్తున్న డాక్టర్ కె.శివన్



తాము సాధించిన పట్టాలు చూపుతున్న ర్యాంకర్లు

**ఈనాడు డిజిటల్, బెంగళూరు :** అంతరిక్ష అద్భుతం.. చంద్రయాన్-2 త్వరలోనే గగన్‌యాన్‌తో భారతదేశం శాస్త్రసాంకేతిక రంగాల్లో గర్వంగా తలెత్తుకుంటుందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అధ్యక్షుడు డాక్టర్ కె.శివన్ అన్నారు. ఆయన సోమవారం సాయంత్రం జైన్ విశ్వవిద్యాలయం తొమ్మిదో స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'ఏ పరిశోధనలైనా తొలి ప్రయత్నంలోనే విజయం సాధించలేవు. ఇస్రో సైతం ఉపగ్రహాలను తయారు చేసే క్రమంలో వైఫల్యాలను ఎదుర్కొంది. తాజా చంద్రయాన్-2 సైతం తొలి ప్రయత్నం సాఫీగా సాగలేదు. తర్వాత పుంజుకున్నాం. వైఫల్యంతో కుంగిపోతే చంద్రయాన్-2ను ప్రయోగించేవాళ్లం కాదు. ఇదే విధానాన్ని విద్యార్థి దశలోనూ అలవరచుకోవాలి. లక్ష్యం చేరే వరకు నిద్రపోరాదన్న డాక్టర్ అబ్దుల్ కలాం సందేశాన్ని మరచిపోరాదు' అని సూచించారు. అంతరిక్ష విజ్ఞానానికి సగటు జీవన ప్రమాణాన్ని మార్చగల సత్తా ఉందన్న ఆయన కొత్తగా ఆలోచించే తత్వంతో పరిశోధనలు విజయవంతం అవుతాయన్నారు. ఇదే సందర్భంగా జైన్ డీమ్డ్ విశ్వవిద్యాలయం కులపతి డాక్టర్ సి.జి.కృష్ణదాస్, అధ్యక్షుడు డాక్టర్ చెన్‌రాజ్ రాయ్‌చంద్, ఉపకులపతి డాక్టర్ ఎస్.సుందరరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 3,711 విద్యార్థులకు పట్టాలు అందజేయగా 171 మందికి ర్యాంకులు, మరో 71 మందికి స్వర్ణ పతకాలు అందించారు.